# శిక్ష పొడిగించరూ...?!

-కొండవలస శ్రీనివాసరావు

"ఏం సన్యాసీ... ఇలా వచ్చావ్...?" అడిగారు సూర్యం మాష్టారు.

"మా మల్లిగాడి ఆగడాలు మితిమీరి పోతున్నాయి బాబూ..." తిండి గింజలు ఉంచడు. ఇంట్లో డబ్బు తీసుకుపోతాడు. ఏదీ దొరకకపోతే ఇంట్లో దొరికిన గిన్నో చెంబో తీసుకుపోయి అమ్మేసి పూటుగా తాగొస్తాడు" చెప్పాడు సన్యాసి.

"అవును విన్నాను... వాడ్ని దొంగతనం నేరంపై పోలీసులు అరెస్టు చేసారట కదా..."

అవును బాబూ.... అదే కదా నా బాధ. ఆడిని విడిపించి తగిన బుద్ధి మీరే చెప్పాలి మాష్టారూ.

"మరి ఇన్నాళ్లూ నీవేం చేసావ్ సన్యాసీ..."

ఏమి చేశానంటే ఏం చెపుతాను బాబూ...

"ఇదేం పనిరా... హాయిగా ఇంట్లో పొలం పని పట్రా చేసుకోక అని చెప్తే ఖస్సు...న లేస్తాడు బాబూ... ఆడికి మీరే తగిన బుద్ధిచెప్పకపోతే ఆడి పెళ్లాం బతుకు నాశనమైపోద్ది బాబూ..." చెప్పాడు సన్యాసి.

"సరే... మరి ఏం దొంగతనం చేసాడని పోలీసులు పట్టుకెళ్లారు...?"

"ఏందొంగతనం అంటే ఏమని చెప్పేది బాబూ..."

దొంగోడికి ఏదిచేస్తే దొంగతనం కాదు...

ఆ దేవుడి మిల్లులో ధాన్యం బస్తాలు రెండు దొంగతనం చేసి షావుకారుకు అమ్ముతుంటే పట్టుబడ్డాడు మాష్టారు. అందుకే పోలీసోళ్లు ఆడ్ని పట్టుకెళ్లారు మాష్టారు. పిల్లలు పుట్టకపోతే బాధ.... పుట్టి బుద్ధిగా లేకపోతే మరీబాధ... ఏమైన పిల్లలతో ఈ బాధ ఎటూ తప్పేటట్టులేదు బాబూ..." కన్నీళ్ల పర్యంతమయ్యాడు సన్యాసి. సరేసరి... నీవు బాధ పడకు సన్యాసీ... నేను ఇప్పుడు పట్నం వెళుతున్నాను... మల్లేసు సంగతి కనుక్కుంటాను. కనుక్కోవడం కాదు మాష్టారూ ఆడ్ని పోలీసుల చెరనుండి విడిపించుకు రావాలి... ఆడు అక్కడ ఏం తిప్పలు పడుతున్నాడో... ఆడి తల్లీ, పెళ్లాం ఒకటే గోల... అందుకే ఆడిని విడిపించటానికి తమతో నేను కూడా వస్తాను.

"ఇప్పుడు నీవునాతో వచ్చి చేసేదేమీలేదు సన్యాసీ... నేను అంతా చక్కదిద్ది వస్తాను కదా... నీవేం దిగులు పడకు... వెళ్లు నీ భార్య, కోడలికి ధైర్యం చెప్పు..." చెప్పారు సూర్యం మాష్టారు.

ఆడ్ని తమరేరచ్చించాల... కొంత డబ్బు మాష్టారికి ఇవ్వబోయాడు సన్యాసి.

డబ్బులు నాకెందుకు సన్యాసీ... నీపని నాపని కాదా.. మన ఊరివాడిని పోలీసోళ్లు తీసుకెళ్లారంటే వాడిని విడిపించే బాధ్యత నాకు లేదా... "నేనెలాగూ టౌను వెళ్లుతున్నాను. అలాగే మల్లిగాడి సంగతి తేల్చుకొని వస్తాను..." చెప్పారు మాష్టారు.

"ఈకాలంలో కూడా డబ్బు లేకుండా పనిచేసే వారున్నారంటే అది మీరే మాష్టారూ.... మీకు దేవుడు చల్లగా చూడాల... మరి శలవ్...నేను వస్తాను" అంటూ సన్యాసి అక్కడినుండి వెళ్ళిపోయాడు.

○ ○ ○

సన్యాసికి ఒక్కగానొక్క కొడుకు మల్లేసు. గారాబంగా పెరిగాడు. ఊళ్లో జులాయి కుర్రాళ్లతో కలిసి చెడుఅలవాట్లకు లోనయ్యాడు. చదువు అబ్బలేదు సరికదా ఇంట్లో పొలం పనులు కూడా చేయడు. సన్యాసి కొడుకును ఏమీ అనలేక మనసులోనే కుమిలి పోయేవాడు. పెండ్లి చేస్తే బాగుపడతాడేమో అని పక్క ఊరి అయినింటి పిల్ల గౌరీని మల్లేసుకిచ్చి పెండ్లి చేసాడు సన్యాసి. అయినా మల్లిగాడి బుద్ధి మారలేదు. ఆ ఊరి పాఠశాల ఉపాధ్యాయుడు సూర్యం ఎవరికి ఏపని చేయాల్సి వచ్చినా వారికి సహాయం చేస్తాడు. ఇప్పుడు మల్లేసును పోలీసులు నుంచి తప్పించే ప్రయత్నంలో టౌనుకు వెళ్లారు సూర్యం మాష్టారు.

○ ○ ○

"దండాలు మాష్టారు...."

"వచ్చావా సన్యాసీ... పోలీసోళ్లతో కలిశాను..."

"మా మల్లేసును ఇడిసి పెట్టేశారా మాష్టారూ..." ఆతృతగా అడిగాడు సన్యాసి.

"విడిచి పెట్టేస్తారు... కానీ నేనే వద్దన్నాను. సన్యాసీ..."

"అదేమిటి మాష్టారూ... తమరే వద్దనేశారా...

ఆడ్ని ఇడిపించుకొస్తారనా కొండంతఆశతో ఇంటిల్లిపాది చూస్తున్నాం...." ఆదుర్దా దుఃఖంతో

కూడిన స్వరంతో అడిగాడు సన్యాసి.

"అవును సన్యాసీ... మల్లిగాడికి బుద్ధి వచ్చేందుకే పోలీసుల చెరనుండి విడిపించలేదు"

"ఆడి తల్లి, పెళ్లాం నిన్నటి నుండి ఒకటే గోల. మీరేమే ఇలా అంటున్నారు.. నాకేదీ అర్థమై చావదు.." గద్గద స్వరంతో అన్నాడు సన్యాసి.

"మల్లిగాడికి మంచే చేస్తానని నీకు నమ్మకమే కదా...?"

"ఎంత మాట మాష్టారూ... మీ మీద అపసన్మకమైతే నామీద నాకే నమ్మకం లేనట్టు మాష్టారూ..."

మొదటి నుండి ఈ ఊరి ప్రజల కష్టాలు కాపాడుతున్న మా దేవుడు మీరే మాష్టారు.. మరి మా మల్లిగాడి విషయంలో మీకు ఏది మంచి అనిపిస్తే అదే చెయ్యండి మాష్టారూ...." నమ్మకంగా పలికాడు సన్యాసి.

"అయితే నువ్ వెళ్లు... రేపు ఒకసారి మల్లిగాడి భార్య గౌరీని నా దగ్గరకు పంపించు" చెప్పారు మాష్టారు.

"అట్టాగే మాష్టారూ... వస్తాను మరి" అంటూ వెళ్లిపోయాడు సన్యాసి.

○ ○ ○

రెండు వాయిదాల తరువాత చిల్లర దొంగతనాలు మితిమీరి చేస్తుంటాడని, ఊళ్లో న్యూసెన్స్‌గా తయారయ్యాడని మేజిస్ట్రేటు మల్లేసుకు ఒక సంవత్సరం పాటు సాధారణ జైలు శిక్ష విధించారు. మల్లేసుకు జైలు శిక్ష పడగానే సన్యాసికి నిరాశే మిగిలింది. మాష్టారి మంచితనాన్ని శంకించాడు సన్యాసి. అయినా పైకి ఏం అనలేక.

"నా ఖర్మకు ఎవరి అన్నా ఏముంది?" అని కుమిలిపోయాడు సన్యాసి.

○ ○ ○

కాలగర్భంలో యాడదీ కాలం ఇట్టే గడిచిపోయింది. మల్లేసు జైలు నుండి విడుదలయి వచ్చాడు. సూర్యం మాష్టారు మల్లేసును చూడడానికి సన్యాసి ఇంటికి వెళ్లారు.

"దండాలు మాష్టారూ... రండి కూర్చోండి" నులక మంచం వేశాడు సన్యాసి.

"బావున్నావా సన్యాసీ... మల్లేసు జైలు నుండి విడుదలై వచ్చాడని విని వచ్చాను.. బావున్నాడా... వాడేడీ..?"

"నమస్కారం మాష్టారు..." మాష్టారు గొంతు వినిపించి ఇంటిలో నుండి బైటకు వచ్చాడు మల్లేసు.

## దలారి

రైతేరాజు / రైతు దేశానికి వెన్నెముక
జై జవాన్, అన్నదాత
ఫ్రీ కరెంటు, జలయజ్ఞాలు
స్వర్ణాంధ్రలు, హరితాంధ్రలు
అమలుకాని హామీలు / ఆరుగాలం కష్టపడి
కరువు కాటకాలకు, అతివృష్టి అనావృష్టికి
చీడ పీడలకు, గాలికి ధూళికి, ఎదురొడ్డి
నారు పోసి నీరు పోసి
కన్నబిడ్డలా పెంచుకున్న పంట
పండిన పంట చూస్తె ఆనందం
అమ్మబోతె దుఃఖం / పండించేది రైతైతే
ధర నిర్ణయించేది మాత్రం దలారి
రైతు పంట దళారికి కాసుల పంట
అమ్మబోతె అడివి కొనబోతె కొరివి
నకిలీ మందులు నకిలీ ఎరువులు
నకిలీ విత్తనాలు కంపెనీల మాయాజాలం
పురుగు మందుల కంపెనీలు
ఎరువుల కంపెనీలు
ఏడాది తిరక్కముందే కోటికి పడగలెత్తుతున్నాయి
ఏటేటా రైతు బక్కచిక్కుతున్నాడు
పెట్టుబడికి పంట ధరకు పొంతనలేదు
వేల కోట్ల సబ్సిడీలు, వేల ఎకరాల భూములు
కంపెనీలకు ధారాదత్తం / లక్షల్లో భూములు కొని
కోకాపేటలో కోట్లల్లో అమ్ముకుంటున్న సర్కారి
బ్రోకర్ / రైతు పంటకు మాత్రం
ఐదు, పది పెంచుతున్న ధర్మ ప్రభువులు
కంచె చేను మేస్తె కాపాడేదెవరు
మొన్న మిర్చి, టమాటా
నేడు ధాన్యం, బత్తాయి ధరలు పతనం
దలారి చేతిలో గిలగిలలాడుతున్నాయి
ఏదైతేనేమి రైతు నోట్ల మట్టి / అన్నదాతా సుఖీభవ
రైతన్న ఇంట్లో ఆకలి కేకలు
కల్లాకపటం తెలువని రైతన్నకు
మాయామర్మం తెలువదు
నీతి నిజాయితికి మారుపేరు
అబద్ధమాడలేదు ఐపి పెట్టలేదు
అందుకే ఆత్మహత్యల వైపు పరుగులు

**-మేరెడ్డి యాదగిరిరెడ్డి**

"బావున్నావా మల్లేసు..." ఆప్యాయంగా అడిగారు మాష్టారు.

"మీ దయవలన బావున్నానండీ..."

"నాదేముంది మల్లేసు... అంతా నీ భార్య గౌరి చలువే" చెప్పారు సూర్యం మాష్టారు

"అదేమిటి మాష్టారూ..." నాకు జైలు శిక్ష పడడంలో గౌరి ప్రమేయం ఏముందీ...? ఆశ్చర్యంగా అడిగాడు మల్లేసు.

"గౌరి నీ విషయంలో పెద్దపనే చేసింది మల్లేసూ.. కాస్తా చదుకొని తెలివైన పిల్లకదా..."

"తమరు చెప్పేదేమిటో అర్థమయ్యేలా చెప్పండి మాష్టారూ..." సన్యాసి ఆతృతగా అడిగాడు.

"అవును.. మాష్టారు చెప్పేదంతా నిజమే... నేను చేసింది తప్పే అయితే నన్ను క్షమించండి... అప్పుడే అక్కడకు వచ్చిన గౌరీ అంది.

"అసలేం జరిగిందో తొందరగా చెప్పవే గౌరీ అత్త వరాలు అడిగింది."

"అవును అత్తా... నీ కొడుక్కు ఏడాదిపాటు జైలు శిక్ష పడడానికి నేనే కారణం".

అక్కడ బాంబు పడినంతగా బెదిరారు గౌరీ భర్త. అత్తా, మామలు. ఒకరి మొహాలు ఒకరు అను మానంగా చూసుకున్నారు...

"మొగుడు ఎంతచెడ్డవాడైనా భర్తను జైలు పంపించే పెళ్లాం ఎక్కడైనా ఉంటుందా...? నీ వసలు ఆడ దానివేనా...?" అగిడాడు సన్యాసి.

"శాంతించి సన్యాసీ... అసలేం జరిగిందటే..!"

చెప్పసాగేరు సూర్యం మాష్టారు.

"ఆరోజు గౌరీనీ నా దగ్గరకు పంపించమన్నాను, జ్ఞాపకముందా సన్యాసీ.."

"అవును మాష్టారూ...." మల్లిగాడిని పోలీసులు తీసుకెళ్లాక గౌరిని తమ దగ్గరకు ఒకసారి పంపమంటే పంపించాను గుర్తుంది... అయితే ఏం జరిగిందీ..?"

మల్లేసును తొందరగా విడిచిపెట్టేస్తే వాడి ప్రవర్తనలో మార్పురాదు. సరికదా వాడి అలవాట్లు వాడివే. వాడు దురలవాట్లు మానాలంటే వాడీ పరిసరాలకు, సహవాసగాళ్లకు దూరంగా జైల్లోనే కొంత కాలం వుంటే బాగు పడుతాడని గౌరి చేత మేజిస్ట్రేట్‌కు ఒకఅర్జీ పెట్టించాను... అదేమంటే...

"నా భర్త మల్లేసు చెడు అలవాటులకు బానిసై చీటికి మాటికి దొంగతనాలు చేస్తుంటాడు. తాగి సంసారం నరకం చేస్తున్నాడు.. నన్ను నా అత్తా మామలను నానా విధాలా బాధ పెడుతున్నాడు. అతన్ని జైల్లోనే కొంతకాలం ఉంచితే అతనిలో మంచి పరివర్తన రాగల దని నమ్ముతున్నాను... కనుక నా భర్త అయిన మల్లేసును వీలైనంతవరకు శిక్ష పొడిగించి జైల్లోనే కొంత కాలం ఉండనివ్వమని మేజిస్ట్రేట్ వారిని కోరుచున్నాను.

ఇట్లు

ముద్దాయి మల్లేసు భార్య గౌరి.

గౌరి పెట్టుకున్న అర్జీ జడ్జీగారు పరిశీలించి మల్లేసుకు ఓ ఏడాదిపాటు సాధారణ జైలు శిక్ష విధించారు. తరువాత జరిగిన సంగతి మీ అందరుకూ తెలిసిందే..." చెప్పారు సూర్యం మాష్టారు.

మంచి పనిచేశారు మాష్టారూ... గౌరీచేత అలా అర్జీపెట్టించడమే నాపాలిట వరమైంది. జైల్లో ఉన్నంత కాలం చెడు అలవాట్లకు దూరమయ్యాను.

తాగడం, దొంగతనం చేయడం మానేశాను..జైల్లో వ్యవసాయ పనులు చేయడం చక్కగా నేర్చుకున్నాను. ఇంతకంటే మంచి ఇంకేం జరగాలి మాష్టారూ...?" చెప్పాడు మల్లేసు.

ఇంత కథ నడిపించిన మాష్టారూ ఋణం తీర్చ లేనిది. ఆయన సాక్షాత్తూ నా ఇంటి దేవుడే.. అతన్ని ఎదిరించి మాట్లాడి అవమానంగా ఉంది. అపార్థం చేసుకున్నా సన్యాసి నోట మాటరాక సూర్యం మాష్టార్ని చూస్తూ అచేతనంగా ఉండి పోయాడు.

"మల్లేసును మంచిదారిలో పెట్టించిన మా కోడలు మా ఇంటి మహాలక్ష్మి అయితే అందుకు కారణమైన సూర్యం మాష్టారు మా దేవుడే..." కృతజ్ఞతతో అన్నాడు సన్యాసి. ■

## ముందూ-వెనుకా

మీకొక ప్యాకేజి
పరక వడ్డీకి పావలాలు
సున్నా వడ్డీకి తాయిలాలు
అసలు సిసలుగా మీరుంటేనే
లేపోతే అంతా సున్నాయే
మరో ప్యాకేజీ విడుదలవుతుంది
లాఠీచార్జి అరెస్టు
ఆనక శ్రీకృష్ణ జన్మస్థానం
అరెస్టా ఎవరెస్టా?

—మిస్టర్ గుడి